# డిపెండెన్స్

కొంపెల్ల లక్ష్మీ సమీరజ



**ఒక వ్యక్తిలోని వ్యక్తిత్వం వికసించటానికైనా, కుదించుకు పోవటానికైనా అంకురార్పణ జరిగేది ఆ వ్యక్తి బాల్యంలోనే ! అవును...... 'సంసారం ఒక మహా సముద్రం అయితే, మణుల్లా వెలిగే కొన్ని జీవితాలకి సంబంధించిన సత్యాలు, మిధ్యానుబంధాలనే సముద్రపు నాచు మొక్కల కింద పడి వెలుగును కోల్పోతాయి! ఇటువంటి జీవిత సత్యాలు అనుభవంలోకి వస్తే తప్ప కొందరికి అర్ధంకావు.**

ఇది ఎప్పుడో దాదాపు ఇరవై పాతికేళ్ళనాటి మాట! అప్పుడు నేను మునిసిపల్ స్కూల్లో టీచరుగా పనిచేస్తూ ఉండేవాడిని. మా ఇంట్లో ఒక కుటుంబం అద్దెకు వచ్చి దిగారు. ఆయన కలెక్టరాఫీసులో పనిచేస్తూ ఉండేవాడు. నలుగురు పిల్లలు! ఆయన తల్లి కూడా వాళ్లతోటే ఉండేది. ఆయన ఒక్కడే ఆవిడ కొడుకు కావడంతో. కోడలితో ఆవిడకు ఎప్పుడూ పడేది కాదు. రాత్రి నిద్రపోయే నాలుగు ఘడియల కాలమూ తప్పించి రోజస్తమానం ఇద్దరూ హోరాహోరీ కొట్లాడుకుంటూనే ఉండేవారు.

ఆయన భార్యకి పుట్టింటి బలగం ఎక్కువ. అయిదుగురు అన్నదమ్ములు. అయిదుగురు అక్కచెల్లెళ్లు వాళ్లు! ఎప్పుడూ ఎవరో ఒకరు వస్తూనే ఉండేవారు. ఆవిడ వాళ్లకి తన భర్త ఉద్యోగపు హోదాలో మర్యాదలు జరిపేది. అది అత్తగారికి ఇష్టం ఉండేది కాదు. 'ఎప్పుడో ఒకసారి వచ్చేవాళ్లకి మర్యాదలు చేయాలి కానీ ఎప్పుడూ వచ్చే వాళ్ళకి మర్యాద లేమిట'నేది.' అదిగో - నా పుట్టింటివాళ్లు వస్తున్నారని, కళ్లలో నిప్పులు పోసుకుంటున్నా' రనేది కోడలు. 'నా మనవలకి లేకుండా చేసి నీ పుట్టింటికి దోచిపెడుతున్నావు నా కొడుకు సంపాదనంతా' అనేది అత్తగారు. 'నువ్వా పదిమందిని కంటే నీ వాళ్లకీ పెట్టేదాన్ని. నేనేం చేయను నీ కొక్కడే కొడుకు అయితే' అనేది కోడలు -

మహానుభావుడు... ఆ గొడవల్లో ఆయనేమీ కలగజేసుకునేవాడు కాదు. వీథరుగు మీద పేపరు

చదువుకుంటూనో, మడిగట్టుకుని దేవుడి దగ్గర కూర్చుని 'కృష్ణారామా' అనుకుంటూనో కాలం వెళ్లబుచ్చుకునేవాడు. వేళకి పెడితే తినేవాడు, లేకపోతే అదీ లేదు... అలాగే వెళ్లిపోయేవాడు ఆఫీసుకి.

కొన్నాళ్లకి ముసలమ్మకి జబ్బు చేసింది. ఓపిక నశించేసరికి ఇక ఆ ఇంట్లో తను గడుపుకోవటమే నన్న సత్యం తెలిసొచ్చి నోటిని అదుపులో పెట్టుకుని, అన్నీ కళ్లెట్టుకు చూస్తూ ఊరుకునేది. అత్తగారి పెత్తనం తగ్గేసరికి కోడలి ఆధిక్యానికి తిరుగు లేకుండా పోయింది.

ఆవిడను 'ఆహా ఓహో' అంటూ పొగిడితే చాలు ఏమయినా చేసేస్తుంది. ఆ బలహీనతను పట్టుకుని ఆవిడ అన్నదమ్ములు, అప్పచెల్లెళ్లు వాళ్ల అవసరాలకి ఆవిడను బాగా ఉపయోగించుకుంటూ ఉండేవాళ్లు.

భర్త సంపాదన వాళ్లకు ఖర్చుపెట్టి. వాళ్లిళ్లకు వెళ్లి వాళ్ల అవసరాలకి చాకిరి చేసి ఇంటికొచ్చి పడుకునేది ఆవిడ!

ఆవిడ నోటికి భయపడి భర్త ఆ విడనేమీ అనగలిగేవాడు కాదు. ఉన్న ఒక్క ఆడపిల్లా చిన్నపిల్ల కావటంతో పెద్దవాళ్లు... మగపిల్లలే ఇల్లు సర్దుకునేవాళ్లు గుట్టుగా!

తండ్రి ఎంత సంపాదనపరుడైనా, తల్లికే ఆ డబ్బు చాలకపోవటం చేత ఉన్ననాడు తిని, లేనినాడు పస్తుండి అన్నట్లు గడుపుకునేవాళ్లు ఆ పిల్లలు!

మగపిల్లలు ముగ్గురూ నా దగ్గరే చదువుకునే వాళ్లు బడిలో.

ముగ్గురివీ మూడు రకాల మనస్తత్వాలు.


పెద్దవాడికి చాలా మటుకు వాళ్లమ్మ లక్షణాలు వచ్చాయి.

భేషజాలు ఎక్కువ.... గర్వం సంగతి చెప్పనవసరమే లేదు.

ఇంట్లో పెద్దకొడుకుని కాస్త గారాం చేస్తారేమో, మొండితనం కూడా బాగానే ఉండేది.

ఒకరోజు రోడ్డుమీద ఎవరో ఆడపిల్లని అల్లరిపెట్టాడని ఆ పిల్లతాలూకు వాళ్లు కర్రలు పుచ్చుకుని ఇంటి మీదకు వచ్చారు.

ఆ తండ్రి మొహం చూసి, మేమే ఆ కుటుంబాన్ని ఇంట్లో దాచేసి, ఆ వచ్చిన వాళ్లను సర్ది చెప్పి పంపించాము.




రెండవ పిల్లవాడు తల్లి దుబారా లక్షణాలకి పూర్తిగా వ్యతిరేకి. తన సొమ్ము తను దాచుకుని ఎదుటి వాళ్ల నెత్తిమీద చేతులు పెట్టే తత్వం అతడిది. ఇంకా చెప్పాలంటే ఎదుటి వ్యక్తి సంతోషంగా ఉంటే చూసి సహించలేని మనస్తత్వం. మా ఇంట్లో మా పిల్లలు ఓ బిస్కెట్టు ముక్క కొనుక్కుని తింటుంటే.... 'అంతడబ్బు తగలేసి బిస్కెట్టు తింటున్నార'ని వెక్కిరించేవాడు.

ఇక మూడవ పిల్లవాడు - రవి. తండ్రి తల్లికి భయపడి ఇంటిపెద్దగా విడిచిపెట్టిన బాధ్యతను తన భుజాల మీద వేసుకున్నాడు. తల్లిదండ్రులిద్దరి బాధ్యతా రాహిత్యానికీ.... ఇల్లు వీధిన పడకుండా ఉందంటే ఆ పిల్లవాడి వలనే! ఆ ఇంటికి తండ్రి-తల్లికూడా తనే అయి, తన అన్నలూ, చెల్లెలూ మాత్రమే కాకుండా తల్లీ తండ్రీ కూడా 'తన పిల్లలే' అన్నట్లుగా వాళ్లను చూసుకునే వాడు.

ఆ కుటుంబంలో నేను అమితంగా అభిమానించినది ఆ కుర్రవాడొక్కడినే! ఆ పిల్లవాడు కూడా, నేను అతడి టీచరునన్న అభిమానంతోనే కాకుండా, పెద్దన్న గారిని కొట్టడానికి వచ్చిన వాళ్లబారినుంచి ఆ కుటుంబం పరువు కాపాడానని కూడా నేనంటే చాలా గౌరవం చూపిస్తూ ఉండేవాడు.

ఒకసారి వేసంగి సెలవులకి మా పిల్లల్ని తీసుకుని ఊరు వెడుతూ మా ఆవిడ ఇంటి తాళం చెవి వాళ్లకి ఇచ్చి వెళ్లింది. పరీక్ష పేపర్లు దిద్దేపని ఉండడంతో, నేను వాళ్లతో ఊరు వెళ్లలేకపోయాను. బడి నుండి సాయంత్రం ఇంటికొచ్చి తాళం చెవి తీసుకుందామని వాళ్ల వాటా వైపు వెళ్లాను.

జుట్టు తీయించుకుని, ఫట్టుబట్ట కట్టుకుని, ముసుగు వేసుకుని ఉండే ముసలమ్మగారు ఆ ముసుగులోనే ముఖాన కుంకుమ బొట్టూ, కాళ్లకి పసుపూతో ఒక కుర్చీలో కూర్చుని కనిపించింది ఆ ఇంట్లో. నే నావిణ్ణి చూశాను కానీ ఆవిడ నన్ను చూడలేదు. చూస్తే బాధపడుతుందని నేను చటుక్కున ఇవతలకు వచ్చేశాను.

పూర్వోత్తరపు మనుషులు... పాతకాలపు పద్ధతులు! చిన్నప్పుడే పెళ్లి చేసి ఉంటారు. ఆ చిన్నతనంలోనే కొడుకు పుట్టాడు. కొడుకు పుట్టగానే ఆ చిన్నతనంలోనే ఆయన పోయాడు. ఆయన పోయాడని... బొట్టూగాజులూ తీసేసి, జుట్టు తీయించి కూర్చోబెట్టి ఉంటారు ఆవిడను.. తీరని కోరికలు మనసులో ఉండిపోయి, ఇంట్లో ఎవరూ లేరేమో ఇప్పుడు తీర్చుకుంటోంది పాపం. 'ఇప్పుడు కానీ ఆ కోడలు ,చూస్తే.....' అని ఆలోచించుకుంటూ మా గుమ్మంలో ఉండగానే కోడలు రానే వచ్చింది.

"అదేమి టన్నయ్య గారూ... వదిన గారు తాళాలు ఇచ్చారుగా, లోపల మా అత్తగారి నడిగి తీసుకోక పోయారా... నేను పేరంటం వెళ్లొస్తున్నాను' అంటూ వాళ్ల వాటావైపు వెళ్లింది.

"ఇప్పుడే వచ్చాలేండమ్మా" అంటూ ఆవిడ వెనకే వెళ్లాను నేను. నా మనసులో భయంగానే ఉంది - ఆ ముసలమ్మగార్ని చూసి ఈవిడ ఎలా రియాక్టవుతుందోనని.

ముసలమ్మగా రక్కడ లేదు నేను మళ్లీ వెళ్లేసరికి.

కోడలిచ్చిన తాళాలు పుచ్చుకుని 'బతుకు జీవుడా' అని నేను ఇవతల కొచ్చిపడ్డాను.

నా వెనకాలే మొదలైంది గొడవ....




సాటిస్త్రీగా ఆవిడ మనసు నర్థం చేసుకోపోగా ఆవిడ చేసిన ఆ పని ఊరువాడా అందరూ వినేలా పెద్దగా గొంతు పెట్టి అరుస్తూ పెద్ద రగడ చేసింది. 'ముసలి తనంలో కోరికలొచ్చాయి' అంది... 'అనాచారపు మనిషి' అంది...

'ఆవిడకి మతిస్థిమితం తప్పిం'దంది...

రెండు దెబ్బలు కూడా వేసినట్టుంది.

మొత్తం మీద భర్త పిల్లలు వచ్చేసరికి ఇంట్లో పెద్ద భాగవతం పెట్టింది... 'అనాచారపు కొంపలో ఉండలేను వెళ్లిపోతా'నంటూ బయలుదేరి!

అసలే ఆ ముసలావిడ జబ్బుతో ఉంది..... తను చేసిన పని తప్పు అని తన మనసులో ఆవిడకీ బాధ ఉండి ఉంటుంది.... కోడలు చూసి యాగీ చేసింది... కొడుకు, మనవలు తన నేమను కుంటారోనని భయంపడిందేమో పాపం.... తెల్లవారే సరికి మరణించి ఉంది. ఆ చావు సహజమో, అసహజమోనని నాకు అనుమానం వచ్చినా, లోపలే నొక్కేశాను దానిని నేను.

అప్పుడు చూశాను ఆయనలోని కోపం!

'చిన్నప్పుడు పెళ్లయి వచ్చావు! చిన్నపిల్లవని కడుపులో పెట్టుకుని చూసుకుంది! నీ తప్పులన్నీ కాచింది. తన కడుపులో అన్నం తీసి నీకు పెట్టింది. ఆవిడ ఏం చెప్పినా మన మంచికే చెప్పింది కానీ నీ మీద పెత్తనం చెలాయించి కోరంటికం పెట్టాలని చెప్పలేదు. అయినా నువ్వు ఆవిడ్ని అన్ని విధాలా బాధపెట్టావు. చివరకు ఆవిడ ఏదో మనసు చంపుకోలేక చేసిన పనిని యాగీ చేసి ఆవిడని నువ్వే చంపావు...' అంటూ కాలరుద్రుడే అయ్యాడు ఆయన..

అంతే..

ఇంకా ముసలమ్మగారి శవం అక్కడే ఉంది.

భర్త తనని తిట్టాడన్న బాధతో ఈవిడ వెళ్లి నూతిలో దూకింది.

బయట వాళ్లకి తెలియకుండా ఎలాగో ఆవిణ్ణి బైటకు లాగాము.

కాలు విరగటంతో ఆస్పత్రిలో చేర్చవలసి వచ్చింది.

ముసలావిడకు అంత్యక్రియలు చేయాలని తండ్రి, మిగిలిన పిల్లలు ఇంట్లో ఉండిపోతే, మూడవ పిల్లవాడు రవి, నేను ఆవిడతో ఆస్పత్రిలో ఉన్నాము...

'నా భర్తని నేనెంత బాధపెట్టానా, నా అత్తగారిని చంపానా....' ఏనాడూ పల్లెత్తుమాట అనని ఆయన, ఇవాళ అంత చేటు తిట్టారంటే నాది తప్పే అయి ఉంటుంది. నే నెలాగు ఆవిణ్ణి బతికించలేను. నా మొహం ఇక ఆయనకు చూపించలేను.... నేను చచ్చిపోవాలి...'' అంటూ ఉన్మాదిలా ఆవిడ మాట్లాడుతుంటే డాక్టర్లు ఆవిడకు మత్తు ఇంజక్షన్లు ఇచ్చి పడుకో బెట్టారు... ఆవిడ ఆ ప్రవర్తన నాకెందుకో నటనలా అనిపించింది.

తల్లి ప్రవర్తనా... ఇంట్లో పరిస్థితులు చూసి తట్టుకునే వయసు కాదు పదిహేనేళ్ల వయసంటే ... రవి ఆ వయసు పిల్లవాడే మరి!

ఆ పిల్లవాడు తల్లిని చూసి కుళ్లికుళ్లి ఏడుస్తుంటే నా గుండెల్లో దాచుకున్నా నతడిని, ఓదార్పుగా వెన్ను రాస్తూ!

ఆవిడవెళ్లి చాకిరీ చేసన పుట్టింటి వాళ్లెవ్వరూ ఆ సమయానికి వాళ్లని ఆదుకోవటానికి రాలేదు. ఆ తరువాత.... పెద్దపిల్లలిద్దరూ నెమ్మదిగా తల్లిదండ్రులకు మానసికంగా దూరం కాసాగారు. రవిమాత్రం వాళ్ల ప్రేమను... ఆత్మీయతను కూడా తనే తీసుకున్నాడా అన్నట్లు అందరినీ మరింత అభిమానించి బాధ్యత పడసాగాడు.

ఉద్యోగాలు వచ్చే సమయానికి ... పెద్ద పిల్లలిద్దరూ వాళ్ల దారి వాళ్లు చూసుకుని వాళ్ల జీవితాలలో స్థిరపడిపోయారు - పూర్తిగా ఇంటి గురించి వదిలేసి!

తన జీవితాల్ని వాళ్లకిందరికీ అనుకూలంగా మలచుకున్నాడు రవి! తనకోసం తను బతకటం అనేది అతడికి తెలియదు. తనకంటూ అభిప్రాయాలూ... భావాలు ఏమీ లేవు. అతడికి కావలసినదల్లా 'తనవాళ్లం'దరూ సుఖంగా, సంతోషంగా ఉండటం...

ఆ కారణంగానే చెల్లెలి పెళ్లి అయితే కానీ తాను చేసుకునేది లేదని గట్టిగా పట్టుపట్టి ఆగాడు.

ఆ పిల్లకి అచ్చంగా తల్లి లక్షణాలన్నీ మూసలో పోసి మరీ వచ్చాయి.

అహంకారం.... దర్పం.... భేషజం.... మొండితనం... చచ్చయినా సరే సాధించాలన్న మంకు పట్టుదల అన్నీను.

రానిదల్లా తల్లిలాగా పుట్టింటి మీద మమకారమే.

అందువల్లనే సినిమాలు చూసి... నవలలు చదివి ఊహాలోకాల్లో విహరిస్తూ రాజకుమారుడు వచ్చి తనను ఎగరేసుకుపోతాడని .... ఆ రాజకుమారుడి కోసం ఎదురు చూస్తూ తండ్రిని... అన్నగారిని తాహతుకు మించిన సంబంధాల కోసం అడిగేది, తెచ్చిన సంబంధాలను కాదనేది. బలవంతంగా ఒప్పించాలని చూస్తే నూతిలో దూకుతానని ఒకసారి ప్రయత్నం చేసికూడా బెదిరించింది.

ఆ స్వార్థం పెరిగిపోయి...

దానికి తల్లి దోహదం చేయబట్టీ ఒకనా డాపిల్ల ఎవరితోనో వెళ్లిపోయింది..

మింగలేక... కక్కలేక అన్నట్లు ఇంట్లోవాళ్లు బాధపడుతుండగానే... నెల్లాళ్లకు తిరిగి వచ్చింది - రెండవనెల గర్భంతో - అతనెవరో మోసం చేశాడని చెప్పి ఏడుస్తూ....

అసలు సంగతి మూసిపెట్టి దూరానున్న పెద్ద కొడుకు ద్వారా ఆ ఊళ్లోనే ఆ పిల్లకి ఏదో సంబంధం

చూసి అక్కడే ముడిపెట్టి వచ్చారు వీళ్లు..

ఆయన రిటైరయ్యే ముందరే రవికీ మంచి ఉద్యోగం వచ్చింది. అతడితోపాటు అతడి ఉద్యోగపు ఊరు వెళ్ళారు వాళ్లు, దాదాపు పదిహేనేళ్లపైగా మా ఇంట్లో ఉన్నాక.

రవి పెళ్లికి కార్డు వేశారు.

వెళ్లాము మేము.

ఆడపిల్ల వాళ్లు మాకు దూరపు బంధువులన్న సంగతి అక్కడ కెళ్లాక తెలిసింది మాకు. అంచేత నేనేమో... పెళ్లికూతురి మీద చాలా జాలేసింది నాకు - ఆ ఇంటి కోడలవుతున్నందుకు!

ఆ అమ్మాయి.

"అవ్యంగావీన్నిం... సౌమ్యానావీన్నిం... హంసవారణగామినీం....." అని పెళ్లి కూతుర్ని చూసుకునే వాళ్లు కోరుకునే లక్షణాలు గల పిల్ల ... ముగ్ధ!

రవి కూడా యెగ్యుడు... బుద్ధిమంతుడు... జీవితంలోని ఒడిదుడుకులు, కష్టసుఖాలు తట్టుకుని నిలబడ్డవాడు.... ఉత్తముడు !

ఇద్దరి ఈడూ.. జోడూ చాలా చక్కగా కుదిరినా... రవి నెమ్మదితనమూ, ఆ ఇంటి పరిస్థితులూ... వాతావరణమూ... ఇల్లాలి ప్రవర్తనా అవీ నాకు కనిపించిన సమస్యలు - ఆ అమ్మాయి దృష్టితో చూస్తే!

సరే... నేను చేయగలిగినది ఏముంది కనక?

వధూవరుల మీద మనస్ఫూర్తిగా వాళ్లను ఆశీర్వదిస్తూ నాలుగక్షింతల గింజలు చల్లి వచ్చేశాను!


వాళ్ల పెళ్లయి దాదాపు పదిహేనేళ్లవుతోండగా... రవికి ఉద్యోగరీత్యా ఈ ఊరే బదిలీ కావటంతో ఇక్కడకొచ్చారట... మమ్మల్ని చూడాలని భార్యను వెంటబెట్టుకుని వచ్చాడిప్పుడు.

తల్లిదండ్రుల గురించి 'ఎలా ఉన్నార'ని అడిగితే...

అతడు చెప్పిన విషయాలు నాకు రవిమీద మాత్రమే కాదు - అతడి భార్యమీద కూడా ఉన్న గౌరవాన్ని, ఆ పెద్దవాళ్ల మీద నున్న నిరసన భావాన్ని కూడా మరింత పెంచాయి!


పెద్దాయనకు పక్షవాతం వచ్చిందట...

'తిరుగుబోతు పిల్లకు సంబంధం చూశాము, ఇంకా ఎన్ని బాధ్యతలుపడాల'ని పెద్ద కొడుకూ ' మా ఆవిడ మిమ్మల్ని చూడటానికి వీల్లేదంటోందని




చిన్నకొడుకూ వాళ్లను విడిచిపెట్టేశారట - కనీసం చూడటానికి కూడా రాకుండా! అసలే పరిస్థితులలా ఉండగా... కొడుకులలా అన్నారని ఆవిడ ఎలకల మందు తినేసిందట.

తలదించుకుని రవి చెవుతూ ఉండగానే ఆ అమ్మాయి అందుకుంది - "వాళ్లగురించి ముందు నుంచీ ఆవిడకు తెలుసు కదా! మేము తలమీద పెట్టుకుని చూసుకుంటున్నాము వీళ్లని! నేను కూడా... ముందు నుంచీ ఆవిడతీరు అంత నేనసీ..... ఈయనా వాళ్లనేమయినా గట్టిగా అంటే తట్టుకోలేరని ఆవిడ నన్నెంత నీచంగా చూసినా, ఎంత కష్టపెట్టినా తనదాకా తీసుకెళ్లకుండా సర్దుకుంటూ వచ్చాను. పిల్లల్ని కూడా ఆవిడ



## మంగళం

మొట్ట మొదటి సారి నాటకం చూడటానికి వెళ్లాడు గోవిందం. అదీ పౌరాణిక నాటకం. అక్కడ నటుడు పరమ భయంకరమైన తన గాత్రంతో పద్యాలు సాగదీసి పాడసాగాడు. విసుగెత్తిన గోవిందం ఓ చిన్న స్లిప్ రాసి అతనికి అందించాడు.

అందులో వాక్యం చూసి ఆ నటుడు ఖంగు తిన్నాడు.

అందులో వాక్యం - "మంగళం చివరే పాడాలని రూలేం లేదు."

**- కలపర్తి సత్యం** (ఏలూరు)

రెండు కళ్లా చూడలేదు. కష్టసుఖాలు తెలియని పసివాళ్లు ఆవిడకు ఎదురు మాట చెవుతుంటే, యాగీ చేయటం మొదలు పెట్టింది! ఈ పరిస్థితులలో పెరిగినవాళ్లు రేపు పెద్దవాళ్లయ్యాక... పెద్దవాళ్ల మీద గౌరవం పోగొట్టుకుని, మంచీ మర్యాద లేకుండా తయారవుతున్నారేమోనన్న భయంతో హాస్టల్లో పెట్టేశాము. ముక్కుపచ్చలారని పిల్లలు - మేము ఉండీ లేనివాళ్లయినట్లు ఎక్కడో దూరంగా ఉంటున్నారని కడుపులో కడివెడు బాధపెట్టుకునీ, ఆవిడనే గౌరవిస్తున్నాము ఇంట్లో! ఆవిడ చెప్పిన పనే చేస్తున్నాము. ఏదంటే అదే చెల్లిస్తున్నాము. అయినా మా కష్టసుఖాలగురించి ఆలోచించకుండా ఎక్కడో ఉన్నవాళ్లు ఏదో అన్నారని ఆ పని చేశారావిడ.

మా మామగారి పెన్షను ఆవిడ ఆర్భాటాలకి సరిపోదు. తన ఒక్కరి జీతంమీద ఇంట్లో ఇంత మందిమి, పైగా పిల్లలకి హాస్టలు ఖర్చులు భరిస్తూ గడవటమంటే చాలా ఇబ్బంది పడాల్సొస్తుందని వేణ్ణీళ్లకి చన్నీళ్లుగా నేను ఇంట్లో టైపినిస్టిట్యూటు పెట్టి కాలక్షేపం చేస్తున్నాము. ఏదో ఉన్నంతలో పరువుగా... గుట్టుగా బతుకుతున్నా మనుకుంటే - ఆవిడ చేసిన ఈ పనికి ఊళ్లో తలెత్తుకోలేక పోయాము. ఇంటివాళ్లు ఇల్లు ఖాళీ చేయమంటే... ఇల్లు వెతికినప్పుడు ... ఆవిడవల్ల ఇల్లు దొరకదని తెలిసింది. 'అలాంటి వాళ్లని వృద్ధాశ్రమంలోనో.. ఆసుపత్రిలో నర్సుని పెట్టి ఇంత డబ్బిని ఇచ్చి చేయిస్తూనో ఉంచి వచ్చేట్టయితే ఇస్తామ'ంటూ కొందరు, 'మళ్లీ ఇలాంటి పని మా ఇంట్లో చేస్తే మా పరువేంకావాల'ని కొందరు ఇల్లు ఇవ్వమని నిర్మొహమాటంగా చెప్పేశారు. అతికష్టం మీద ఈ ఊరు ట్రాన్స్ఫరు చేయించుకుని వచ్చేశాము.

# డాక్టర్... డాక్టర్



డా॥ సి. శ్రీనివాసరావు

**తల్లాప్రగడ సూర్యం (జగ్గయ్యపేట)**

**ప్ర : డాక్టర్‌గారూ! ఆస్తమా అంటువ్యాధా? వంశపారంపర్యంగా వచ్చే జబ్బా?**

జ : ఆస్తమా అంటువ్యాధి కాదు. తల్లితండ్రుల నుండి వచ్చే వ్యాధి. తల్లితండ్రులకు ఉంటే పిల్లలకు 16 శాతం వచ్చే అవకాశం ఉంది. తల్లికో, తండ్రికో ఆస్తమా ఉంటే పుట్టే పిల్లలకి 8 శాతం వచ్చే అవకాశం ఉంది.

**పి.యస్. పీటర్ (బెంగుళూరు)**

**ప్ర : ఆస్తమా ఉన్నవాళ్లు ఏయే జాగ్రత్తలు తీసుకోవాలి?**

జ : దుమ్ము, ధూళి, పొగలకు, పొల్యూషన్‌కు దూరంగా ఉండాలి. చింతకాయ, నిమ్మ, కొబ్బరి లాంటి అలర్జీ వచ్చే వాటిని వాడకూడదు. దగ్గు, తుమ్ములు వచ్చే వస్తువులకు దూరంగా ఉండాలి. ముక్కుకి గుడ్డ కానీ, ఫేస్ మాస్క్/ఫిల్టర్ వాడితే మంచిది. ఇల్లు ఊడ్చేప్పుడు దూరంగా ఉండాలి. మీరే ఇల్లు ఊడవవలసి వస్తే నీళ్లు చిమ్మి గుడ్డతో తుడవాలి. లేదా వాక్యూమ్ క్లీనర్ వాడాలి. కర్ర సామాన్లు, ప్లాస్టిక్ వస్తువులు తయారు చేసేవారు, బేకరీలో పనిచేసే వారు తరుచుగా ఈ అలెర్జీని ఎదుర్కోన వలసి వస్తుంది. కొందరికి బహిస్టు సమయంలో, గర్భవతి అయినప్పుడు ఆయాసం వస్తుంది. కొందరికి నొప్పులకు వాడే మందులు (పెయిన్ కిల్లర్స్) వాడితే ఆయాసం వస్తుంది. బిపీ మాత్రలు వాడితే కూడా ఆయాసం వచ్చే అవకాశం ఉంది. అంచేత ఆస్తమా ఉన్నవారు తమకు తాముగా అలర్జీలకు దూరంగా ఉండాలి. ఏ యే మందులు వాడితే ఆస్తమా వ్యాధిని దూరంగా ఉంచవచ్చునో ఇంకోసారి చెప్తాను.

**ఎస్. అప్పారావు (అనకాపల్లి)**

**ప్ర : చల్లగాలి రాగానే నాకు ఆయాసం వచ్చేస్తుంది. శీతకాలం వస్తోంది అంటే నాకు భయమే! శీతకాలంలో ఇన్‌హేలర్ వాడమంటు న్నారు. వాడవచ్చా?**

జ : శీతకాలం రాకముందే ఇన్‌హేలర్ వాడుతూ... శీతకాలం అంతా ఇన్‌హేలర్ వాడితే చాలా మంచిది. అయితే ఇన్‌హేలర్ వాడడానికి మీ డాక్టర్ గారి సలహా తీసుకోండి. వాడే విధానం కూడా ప్రత్యేకంగా ఇస్తాను - వచ్చేవారం.

**అత్తలూరి సూర్యకుమారి (వరంగల్)**

**ప్ర: ఆస్తమా వ్యాధి వచ్చిందంటే ఇక పోవడం ఉండదా?**

జ : అలా ఏమీ లేదు! ఎందుకు పోయిందో... ఎలా పోయిందో... తమకు తెలియకుండా ఈ వ్యాధి నివారణ అయిన వాళ్లు చాలా మంది ఉన్నారు.

**ఎన్. స్వాతి (సికింద్రాబాద్)**

**ప్ర : ఆస్తమా పూర్వకాలం కూడా ఉండేదా? అప్పుడు వాళ్లు ఏం మందులు వాడేవారు?**

జ : పూర్వం కూడా ఉండేది. అప్పుడు ఏవో ఆకులు... వేళ్లూ అవీ ఎండపెట్టి వాటితో పొగ పెట్టేవారట! ఆ పొగ పీలిస్తే వ్యాధి కొంత నయం అయేదట! అలాగే హుక్కా పీల్చేవారట! ఆ విధానంలో నుంచే ఆస్తమా సిగరెట్లు వచ్చేవి. ఇప్పుడు ఇన్‌హేలర్ ఆధునిక మయిన మందు.

ఆస్తమా... క్షయ.... ఎయిడ్స్.... ఛాతీ వ్యాధుల సమస్యల గురించి డాక్టర్ సి. శ్రీనివాసరావు మీకు సమాధానాలు ఇస్తారు. మీ ప్రశ్నలను కొత్తగా వచ్చిన 2 రూపాయల కార్డులు లేదా ఇన్‌లాండ్ కవర్‌ల మీద రాసి పంపండి. మీరు అడుగుతున్న అన్ని ప్రశ్నలకు వారం వారం క్రమంగా సమాధానాలు వస్తాయి.

**డాక్టర్ డాక్టర్**
కేరాఫ్ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
దోమల్ గూడ, హైదరాబాద్ - 500 029.

"పోయిన పరువు గురించి ఆలోచిస్తూ... వాళ్లకేమీ చెప్పలేకా... ఏమీ అనలేకా... ఏదీ చెయ్యలేకా... పరిస్థితుల్ని ఎలా ఎదుర్కోవాలో తెలియకా... ఇంకా ముందు ఏమేమి ఎదుర్కోవాల్సొస్తుందన్న ఆందోళనతో ఈయన పిచ్చివారిలా అయిపోయారు. నిద్రాహారాలు లేవు. ఆరోగ్యం పాడయిపోయింది. అవే చూస్తూ కూర్చుంటే రేపు మన పిల్లలు... మనం... మన జీవితం అన్న ఆలోచన రానేరాదు కదా!

ఇక భవిష్యత్తు గురించి ఆశ ఏ విధంగా ఉంటుంది? ఏం చేయాలో ఏమీ పాలుపోవటం లేదు. పిల్లలు సెలవులకి వచ్చి ఇంట్లో ఉన్నారు. ఆ పెద్దవాళ్లని చూస్తూ ఉండమని వీళ్లని ఇంట్లోనే ఉంచి, మీరే మా సమస్యకేదయినా పరిష్కారం చూపిస్తారని వచ్చాము" అంటూ ఆ అమ్మాయి చెపుతుంటే నాకు 'నెపెంథిన్' పుష్పం జ్ఞాపక మొచ్చింది.

అద్భుతమైన సువాసనల్ని వెదజల్లి తుమ్మెదల్ని ఆకర్షిస్తుందది. తుమ్మెద తేనెకోసం వాలగానే రేకులు ముడిచేసి దాని రక్తం పీల్చి పిప్పి చేసి వదిలేస్తుంది! పిల్లల చదువుల్నీ, ఉద్యోగాల్నీ, మంచితనాన్నీ ఎరగా వేసి కోడళ్లను తెచ్చుకుని, వాళ్లని పీల్చి పిప్పి చేసే తల్లిదండ్రులలాంటి వాళ్లేమరి!

రవి... తన కోసమంటూ తను జీవించటం చేతకానివాడు. తన వాళ్ల సుఖసంతోషాల కోసం తన జీవితం పణంగా పెట్టటానికి కూడా వెనుకాడనివాడు, ఈ పిల్లవాడే మరో తల్లిదండ్రులకి పుట్టి ఉంటే... మణిదీప మయ్యేవాడు! విచక్షణా జ్ఞానం లేని కోడి కూడా, డేగా... గద్దలాంటి పక్షులనించి పిల్లల్ని కాపాడుకోవటానికి రెక్కల కింద దాచుకుని తిప్పుతుంది! మరి మనిషి పుట్టుక పుట్టీ, బుద్ధీ జ్ఞానం లేకుండా పిల్లల్ని ఇలా బాధపెట్టే పెద్దవాళ్ల నేమనాలి? వాళ్లమీద మమకారం అనుబంధం... సముద్రపు నాచుమొక్కల్లా ఈ పిల్లల జీవితాల్ని మింగేస్తున్నాయి!

ముందు మంచీ పరిస్థితులన్నీ తెలుసున్న వాణ్ణి గనక వీళ్ల బాధని అర్థం చేసుకోగలను... కానీ కొండంత సంస్కారంతో నిలబడిన ఈ పిల్లలకి నే నే పరిష్కారం చూపగలను?

"మనిషికి మనిషి కొండంత అండగా నిలవాలి కానీ, అతడిలోని మంచితనాన్ని, సహనాన్ని పరీక్షించే విధంగా ప్రవర్తిస్తూ... పరిష్కారం కోసం ఆలోచించే ఒక సమస్యగా నిలబడకూడదు.. మంచివాళ్లు కనుక ఇప్పటికీ మిమ్మల్ని కాదనక దగ్గరుంచు కున్నారు. కాదని వదిలేస్తే మీ జీవితాలేమవుతాయో ఆలోచించుకుని ప్రవర్తించండి ఇక ముందు...." అటూ ఆవిడతో చెప్పాలని మాత్రం గట్టిగా నిర్ణయించుకున్నాను.